జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 16-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 427 పేజీలు: 4 వెల : రూ.7

# త్రివర్ణ శోభితం




* ఆర్ట్స్ కళాశాల మైదానంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు
* గౌరవ వందనం స్వీకరించిన మంత్రి అచ్చెన్న
* ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
* ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ
* వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు
* ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా

**శ్రీకాకుళం, ఆగస్టు 15(వార్త):** 79వ స్వాతంత్ర్య వేడుకలు శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జాతీయ జెండాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థులు దేశభక్తి జానపద గీతాలు, నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ అలరించాయి. స్వాతంత్ర్య సమరయోధులకు సత్కరించారు. ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు స్ఫూర్తిగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జెసి ఫర్మద్ అహ్మద్ ఖాన్, ట్రైన్ కలెక్టర్ పృథ్వీరాజ్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, డీఆర్వో వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం, ఎచ్చర్ల, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకరరావు, ఎన్.ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయించే జిల్లాగా.. తీర్చిదిద్దుదాం







* కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
* ముగిసిన శ్రీకాకుళం 75వ వజ్రోత్సవ వేడుకలు

**శ్రీకాకుళం:** శ్రీకాకుళం జిల్లాకు 79 ఏళ్ల చరిత్ర ఉందని, ఈ గడ్డ కోసం అనేక పోరాటాలు, త్యాగాలు జరిగాయి.. రైతు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ గౌతు లచ్చన్న, ఆరు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన బొడ్డేపల్లి రాజగోపాల్‌రావు, ఎర్ర నాయుడు వంటి మహనీయులు సేవలు అందించారు.. రాజకీయాలు, వ్యాపారం, సాహిత్యం, శాస్త్రం, రక్షణ దళాలు ఇలా అన్ని రంగాల్లోనూ శ్రీకాకుళం జిల్లా ప్రతిభావంతులను అందించిందని.. అని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోడి రామ్మూర్తి స్టేడియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మనవారు కృషి చేస్తున్నప్పటికీ, స్వంత జిల్లాను అభివృద్ధి చేయడంలో మాత్రం వెనుకబడ్డామన్నారు. వచ్చే 25 ఏళ్లలో 'వెనుకబడిన జిల్లా' అన్న ముద్రను తొలగించి, శ్రీకాకుళాన్ని 'ఉదయించే జిల్లా'గా మలచాలని పిలుపునిచ్చారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 50 ఏళ్ల స్వర్ణోత్సవాల్లో ఎమ్మెల్యేగా, ఇప్పుడు 75 ఏళ్ల వజ్రోత్సవాల్లో రాష్ట్ర మంత్రిగా పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. పోరాట యోధులు, స్వాతంత్ర సమరయోధులు, శ్రామికజీవులు ఇలా అందరి కృషి వల్లే శ్రీకాకుళం గడ్డ పేరు నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, నడుకుదుటి ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్పీ కె. వి. మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్, డిసిసిబి ఛైర్మన్ చౌదరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

# సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంతోనే

**పలాసలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష**

**పలాస, ఆగస్టు 15(వార్త):** రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని పలాసలో ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఆమె స్థానిక మహిళలతో కలిసి బస్సులో శుక్రవారం ప్రయాణించారు. ఏపీలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకం అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్కో పథకం అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో మదర్‌థెరిస్సా పాఠశాల ప్రిన్సిపాల్ వజ్జ భవాని, మహిళలు పాల్గొన్నారు.



### -దేశమంటే మతం కాదు.. భారతీయం

**సరుబుజ్జిలి, ఆగస్టు 15(వార్త):** పాతపాడు పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి, విద్యా కమిటీ వైస్ చైర్మన్ రాయల రూపవతి జెండా ఎగురవేశారు. దేశమంటే మతం కాదని, దేశమంటే భారతీయులని తెలిపారు. శ్రీకాకుళంలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుపుకుంటున్నామన్నారు. పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాతపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ నందివాడ రాజ్యలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



### -విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో..

**మందస ఆగస్టు 15(వార్త):** మందసలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో జెండా వందనం చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కార్యదర్శులు వాయిలపల్లి నారాయణరావు, కొర్ల పాపారావు, ఉప్పాడ రాజారావు, ఎన్.తౌడు, నీలకంఠ నల్ల, కొర్ల వాసుదేవరావు, వడ్డి అభిమన్యు పాల్గొన్నారు.



### -మొక్కలు నాటిన విద్యార్థులు



**మందస ఆగస్టు 15(వార్త):** కొత్తపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినిలు మొక్కలను నాటారు. ఈ మొక్కలను తన జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని భవిరి సుష్మిత అందజేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. వేడుకలలో సర్పంచ్ సేనాపతి దివ్యమురళి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల పీఎంసీ చైర్మన్లు కోమటి దమయంతి తిరుపతిరావు, మూల ప్రకాశరావు, వైస్ చైర్మన్ ఎ.దుర్యోధన, గ్రామ పెద్దలు జి.పున్నయ్య, బి.కృష్ణారావు, వై.నాగేశ్వరరావు, పి.శివకుమార్, డి.వెంకటరావు, జి.బాబ్జీ, ఎస్. జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, జి.భీమారావు, జి.జానకమ్మ ఎ.అప్పారావు, బి.పాపమ్మ, ఎం. చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### -పూర్వ విద్యార్థుల ఔదార్యం



**మందస ఆగస్టు 15(వార్త):** పూర్వ విద్యార్థుల ఔదార్యం చూపారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన లొహరిబంద పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జెండా వందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో 2004-2005 పదో తరగతి విద్యార్థులు రూ.15 వేల బీరువాను అందించి, తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బత్తుల మురళీమోహన్, పాఠశాల చైర్మన్ పిన్నింటి శంకరరావు, ఉపాధ్యాయులు, పెద్దలు పాల్గొన్నారు

### -ఆకట్టుకున్న వేషధారణలు



**మందస ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మందస మండలంలోని హరిపురంలో గల గీతం హైస్కూల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. బత్తిని లక్ష్మణ్ కుమారుడు గగన్ వర్మ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వేషధారణతో అలరించారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

### -విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**జి.సిగడాం, ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నడిమివలస గ్రామ ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ బాలి సావిత్రి, ఎంపీపీ మీసాల సత్యవతి ఆధ్యర్వంలో 'జి.సిగడాం మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సాంటేన శంకరరావు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మీసాల వెంకటరమణ, సర్పంచ్ ప్రతినిధి బాలి రమేష్, ముసిలినాయుడు, మీసాల రామకృష్ణ, పొగిరి అప్పలనాయుడు, బాలి అప్పలసూరి, బాలి తమ్మినాయుడు, దూసి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం - ఎమ్మెల్యే బగ్గు

**నరసన్నపేట-జలుమూరు, ఆగస్టు 15(వార్త):** పోలాకి మండలం, మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశం అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తహశీల్దార్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### -తిలారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

**జలుమూరు ఆగస్టు 15(వార్త):** తిలారు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, స్కూల్ కమిటీ చైర్మన్ పల్లి కీర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తర్ర రామకృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుంచి భారతీయులకు ఎలా విముక్తి కలిగిందో విద్యార్థులకు వివరించారు. బహుమతులు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు కోటేశ్వరి, కాంచన, నాయుడు, చంద్రశేఖర్, అప్పన్న, గుడివాడ కామేశ్వరరావు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.









### -మువ్వన్నల జెండా రెపరెపలు

**నందిగాం, ఆగస్టు 15(వార్త):** నందిగాం మండలంలో వాడవాడలా స్వతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ జాతీయ జెండా ఎగరవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జెండాను ఎగరవేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పెద్దతామరాపల్లి ఆశ్రమ పాఠశాల లో విద్యా కమిటీ చైర్మన్ చంద్రకళ, జయపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సర్పంచ్ పినకనా జోగారావు జాతీయ జెండాను ఎగరవేశారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మత్స్యకార యువతకు సత్కారం

**సోంపేట, ఆగస్టు 15(వార్త):** బారువా మెరైన్ పోలీస్‌స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభ చూపిన మత్స్యకార యువతకు బారువ సీఐ వి.రమేష్.. సత్కరించి..జ్ఞాపికల ను అందించారు. వీరి విజయం తీర ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.శ్రీనివాస్, ఏఎస్ఐలు మాధవరావు కోదండ రావు, సిబ్బంది, మత్స్యకార యువత పాల్గొన్నారు.





# ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

**నరసన్నపేట-జలుమురు, ఆగస్టు 15(వార్త):** మహిళలు విద్యా, ఉద్యోగ, వ్యాపార అభివృద్ధికి స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఏ మూలకైనా ప్రయాణం చేయడం సాధ్యపడుతుందని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథకం ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా పక్షపాతి అని నిరూపించుకున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సులో ఎక్కి మహిళా మణులతో ముచ్చటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కూటమి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ చివరి తేదీ 20



**నరసన్నపేట-జలుమురు, ఆగస్టు 15(వార్త):** రైతుల నుంచి అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్‌ల స్వీకరణ చివరి తేదీ ఈ నెల 20 అని, రైతులు ఎవరైనా ఆ లోగా గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు నమోదు చేసుకోవాలని నరసన్నపేట మండల వ్యవసాయ అధికారి సూర్యకుమారి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదలకు ఆర్థిక వితరణ




**ఇచ్ఛాపురం, ఆగస్టు 15(వార్త):** బెల్లుపడా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రూ.5వేలు, బియ్యం, కూరగాయలు అందజేశారు. మాజీ సైనికోద్యోగి దక్కత సుమన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సాధికారత చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, ఉలాసి శ్యాం రెడ్డి, తిప్పన రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రాయింగ్ ఇనస్ట్రక్టర్లకు ప్రశంసాపత్రాలు



**శ్రీకాకుళం, ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న డ్రాయింగ్ ఇనస్ట్రక్టర్లు పీవీ సత్యనారాయణ, బుడుమూరు రమేష్, జి.రాజారావుకు జిల్లా సమగ్ర శిక్ష అధికారి శశిభూషణ్ ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరికి యూనిటీ టీం రాష్ట్ర కన్వీనర్ గుడివాడ కామేశ్వరరావు, మీడియా ఆర్గనైజర్ దిలీప్‌కుమార్, ఎర్ర సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు చిగిలపల్లి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

# ఉవ రాష్ట్రపతి అభ్యర్థి క్యాంప్ ఆఫీస్‌లో స్వాతంత్ర దినోత్సవం

**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ఉప రాష్ట్రపతి అభ్యర్థి నాయుడు గారి రాజశేఖర్ తన క్యాంపు కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుంట కర్ణవీరుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 'ఎక్సైజ్' పనితీరుకు అవార్డుల పంట







**మందస ఆగస్టు 15(వార్త):** నాటుసారా నిర్మూలనకు ప్రభుత్వం తలపెట్టిన నవోదయం 2.0లక్ష్యాల సాధనకు అనుగుణంగా పని చేస్తున్న సోంపేట ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.రమణ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు పొందారు. కానిస్టేబుల్ విఠలేశ్వరరావు.. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ కమిషనర్, డైరెక్టర్ చేతుల మీదుగా, సోంపేట ఎక్సైజ్ కానిస్టేబుల్ మార్కా రావు.. మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. నాటుసారా నిర్మూలనలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించడం, గతంలో కేసుల్లో ఉండి, పరారీలో ఉన్నవారిని అరెస్టు చేయడం, కేసులో ఉన్నవారిని తహసీల్దార్ల వద్ద బైండోవర్ చెయ్యడంతో పాటు నాటుసారా రవాణా చేస్తున్న వారిని చాకచక్యంగా పట్టుకొని కేసులు నమోదు చేయటంలో పురోగతి సాధించడంలో చూపిన ప్రగతికి ఈ ప్రశంసాపత్రాలు అందు కున్నారు. అవార్డు గ్రహీతలను పలువురు అభినందించారు.

# స్వేచ్ఛవతి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15(వార్త):** ఇచ్ఛాపురం గ్రామ దేవత స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయంలో 4వ శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. మాటురి కిశోర్ రాధికా దంపతులు పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, లలితా పారాయణం, విశేష హారతులు జరిపారు. పెద్దజగన్నాథ స్వామి దేవస్థానంలో కొలువు తీరివున్న మహాలక్ష్మి దేవికి శ్రావణ శుక్రవార పర్వదినం సందర్భంగా ఉదయం పాలు, ఫలరసాలు, పంచామృతాలతో అభిషేకం, అలంక రణ, కుంకుమ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా గులాబీలు, మల్లెలు, కనకాంబరాలు, మందారమ్ తదితర పరిమళ పుష్పాలతో పాటు కస్తూరి పత్రాలు 2008 తో సహస్రనామార్చన, కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం జరిపారు. మహిళలు విష్ణు, లలిత సహస్రనామ పారాయణం సామూహికంగా చేశారు.

# జెండా పండుగ నాడూ తరగతులు

**-ఇచ్ఛాపురం హెబ్రాన్ స్కూల్ నిర్వాకం**

**శ్రీకాకుళం క్రైమ్, ఆగస్టు 15(వార్త):** ఇచ్ఛాపురం హెబ్రాన్ మిషనరీ స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవాన తరగతుల నిర్వహణపై వివాదం చెలరేగింది. ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం యథావిధిగా తరగతులు నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు విద్యార్థులు పుస్తకాలు, క్యారేజీలు తెచ్చుకున్నారు. ఈ విషయం బయటకు పొక్కడంతో స్థానికులు, తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అక్కడకి చేరుకుని ప్రశ్నించడంతో వారిపై పోలీసులకు యాజమాన్యం అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఎదురు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితి గమనించగా తరగతులు నిర్వహణ విషయం తెలుసుకుని విద్యార్థులను విడిచి పెట్టాలని ఆదేశించారు. దీంతో తల్లిదండ్రులకు పిల్లలను తీసుకుని వెళ్లాలని మెసేజ్




రావడంతో వారు నానా ఇబ్బందులు పడ్డారు. పాఠశాల యాజమాన్యం మాత్రం తరగతులు నిర్వహించడం లేదని, కేవలం పోటీల కోసం ఉంచామని తెలిపారు.

# నారాయణవలస సంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



**జలుమూరు, ఆగస్టు 15(వార్త):** జలుమూరు, కోటబొమ్మాళి సరిహద్దులో గల నారాయణ వలస అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు అధికారులు సమన్వయంగా ప్రణాళికను తయారు చేశారు. కొన్నేళ్లుగా సంత ఆక్రమణలతో కుచించుకుపోయింది. అనేక భవనాలను నిర్మించి, సొంతరగా వినియోగించుకున్నారు. దీంతో ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం లేక నష్టం వాటిల్లుతోంది. ప్రస్తుతం లక్షలాది రూపాయలతో సంతను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. సంతలో ఉన్న ప్రభుత్వ స్థలానికి ప్రహరీ ఏర్పాటు చేసి, మట్టితో ఎత్తుగా తయారు చేయాలని. సంత ప్రాంతంలో పక్కా భవనాలు నిర్మించి, వ్యాపారులకు అవకాశం కల్పించేందుకు అధికారులు ప్రణాళిక తయారు చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎర్ర కోట వేడుకలలో సుభాష్ రౌలో

**ఇచ్ఛాపురం, ఆగస్టు 15(వార్త):** దేశ రాజధాని ఢిల్లీలో 79వ స్వాతంత్ర్య వేడుకలను ఎర్రకోట వద్ద ఇచ్ఛాపురం రత్తకన్నకి చెందిన 20 వార్డు తెలుగుదేశం నాయకులు సుభాష్ రౌలో తిలకించారు. పబ్లిక్ గ్యాలరీ వద్ద నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఎగుర వేసిన కార్యక్రమాన్ని వీక్షించారు.











**పలాస, ఆగస్టు 15(వార్త):** త్యాగధనుల ఫలితమే నేటి స్వతంత్రమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం ఆమె పలాస తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగరవేశారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### పలాస మున్సిపాలిటీలో..

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్న ప్రజలు, భావితరాలు మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామారావు, మున్సిపల్ మెప్మా సిబ్బంది, సర్వేయర్, మున్సిపల్ ఇంజనీర్లు, ఆర్పీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ప్రవీణ, ఎంపీడీవో వసంత్ కుమార్, కార్యదర్శులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణపురము శ్రీ సత్యసాయి విద్యావిహార్లో స్థల దాత తర్లనా మంగయ్య పుత్రుడు రమేష్ , ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, వైశ్యసంఘము అధ్యక్షుడు డోకి నాగేశ్వరరావు, సమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డోకి నాగేశ్వరరావు, చార్టెడ్ అకౌంటెంట్ వీవీ సతీష్, మల్లా శరత్, పూండి నూకరాజు, డోకి జగదీష్ ఉపాధ్యాయులు అనుదీప్, మురళీకృష్ణ. సూర్యతేజ పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని డా.వి.కణితీష్ ప్రభుత్వ ఐటీఐ కళా శాలలో ప్రిన్సిపాల్ పైల జవహర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలమే ఈనాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని మనమంతా గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జగదీశ్వరరావు, కె.రవికుమార్, వెంకట్రావు, రట్టి దామోదర్, రమణయ్య, శ్రీదేవి, దిలీప్, యోహాను, వాసు, చౌదరి, కుమార్, మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ బడే యాదవరావు, సూర్యతేజ కళాశాలలో ప్రిన్సి పాల్ దానేటి పద్మజ కామేష్ జెండాఆవిష్కరించారు. బొడ్డపాడు జెడ్పీహెచ్ స్కూల్లో పదోతరగతి పరీక్షల్లో తొలి ఐదు స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. పాఠశాల పీడీ ఆధ్వర్యంలో జరిగిన క్రీడలలో (ఇండోర్ అవుట్ డోర్) విజేతలకు మెమోంటోస్ గ్రామ పెద్దలు బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, పీడీ పద్మాలోచన, ఎస్ఎంసీ చైర్మన్ గర్తం తులసిరావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామ సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీసీ సభ్యులు మద్దిల పాపారావు, కిక్కర ఢిల్లీరావు, పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతనపల్లి గీతమ్మ, మద్దిల రామారావు, మురుపింటి కుమార్‌రాజ్, సార జోగారావు, బొడ్డు సింహాద్రి, మామిడి కమల, ప్రవాస బొడ్డపాడు వాస్తవ్యులు(భిలాయి బొడ్డపాడు సంఘం మాజీ అధ్యక్షులు ) బొడ్డు జగన్నాథం, ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ ప్రతినిధి పోతనపల్లి చిరంజీవి, బొడ్డపాడు యువజన సంఘం ప్రతినిధి బొడ్డు శ్రీనివాస్, అన్నదాత రైతు సంఘం అధ్యక్షులు రాజాం శ్రీనివాస్, జైభీమ్ యువజన సంఘం ప్రతినిధి గర్తం ఈశ్వర్ రావు, సైనిక్ యూనియన్ అధ్యక్షులు తామాడ రామారావు, సాలిన ప్రవీణ్, బొడ్డు మోహన్( ఎక్స్ ఆర్మీ ), తామాడ ధర్మారావు, తామాడ నరేష్, పుచ్చ దుర్యోధన, వంకల ధర్మారావు, పోతనపల్లి ధర్మారావు, అండమాన్ వాస్తవ్యులు బొడ్డు వల్లభరావు(మిలట్రీ), బొడ్డు శ్రీరాములు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### వైసీపీ కార్యాలయంలో..

మహనీయులు ప్రాణ త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్య ఫలాలు కూటమి ప్రభుత్వం హయాంలో కనిపించడం లేదని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పలాసలోని ప్రగతి భవన్ వద్ద వైసీపీ శ్రేణుల నడుమ జాతీయ పతాకాన్ని డాక్టర్ అప్పలరాజు ఎగురవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేసినట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో మహానుభావులు త్యాగాలే కారణమని, అటువంటి స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సినబాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో వైసీపీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్, కౌన్సిలర్లు దుర్గా శంకర్ పండా, బోర చంద్రకళ, సనపల సింహాచలం, కర్రీ మాధవరావు, దున్న నిర్మల సత్యం, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

## వాడవాడల్లో రెపరెపలాడిన జాతీయ పతాకం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15(వార్త):** ఇచ్ఛాపురంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జ్ఞానభారతి స్కూల్లో జూనియర్ సివిల్ జడ్జి ఫరీస్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సెక్రటరీ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ ముకుందరావు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోర పుష్ప జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, నర్తు నరేంద్రయాదవ్ పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయం వద్ద జిల్లా కోశాధికారి వల్లంపటి కృష్ణ ప్రసాద్ జెండా ఎగురవేశారు. కన్యక పరమేశ్వరి ఆలయం లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ మహంతి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రమీల, నరేంద్ర పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆవరణలో చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంజా వీధి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ వర్మ, సుష్మా బన్వాల్, కతిల ప్రసాద్ రెడ్డి, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. రవీంద్ర భారతి స్కూల్లో ఎస్‌బీఐ మేనేజర్ నీలకంఠ సాహు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జికె నాయుడు పాల్గొన్నారు. స్వర్ణ భారతి స్కూల్లో చైర్మన్ చాట్ల తులసీదాసు రెడ్డి జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో కమిషనర్ రమేష్, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీ దివ్య, ఆసి లీలారాణి తదితరులు పాల్గొన్నారు. జనసేన కార్యాలయంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు జెండా ఎగుర వేశారు. శాంతినికేతన్ స్కూల్లో చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి జెండా ఆవిష్కరించారు. డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ త్రినాథ్ రెడ్డి జెండా ఆవిష్క రించారు. ఈదుపురం జిల్లా పరిషత్ కాంద్ర వార్డ్ స్కూల్లో సర్పంచ్ నర్తు ప్రసాద్ జెండా ఎగురవేశారు.



### జలుమూరు మండలంలో ...

**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** జలుమూరు మండలంలో వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలను ప్రజలు జరుపుకున్నారు. జలుమూరు ఎం.ఆర్.ఓ కార్యాలయంలో జెడ్.పి.టి.సి మెండ విజయశాంతి, ఎం.పి.డి.ఓ కార్యాలయంలో ఎంపీపీ వాన గోపి, జలుమూరు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ అశోక్‌బాబు జెండా ఎగురవేశారు. తమ విధుల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో మండల ప్రజాప్రతినిధులు, వీ.ఆర్.ఓ లు, ఎమ్.ఇ.ఒ.లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సచివాలయాల్లో మువ్వన్నెల జెండా



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546